

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 1, జనవరి 2024 8 పేజీలు

చారిత్రక నవలా రచనలో ప్రతిభాశాలి 'అజీజ్'

వైవీయూ పరిశోధక విద్యార్థి పవన్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : చరిత్రలోని అనేక అంశాలు వెలుగులోకి వచ్చేలా పలు చారిత్రక నవలలు రచించిన ప్రతిభాశాలి అజీజ్ అని యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పరిశోధక విద్యార్థి ఎం.పవన్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.వైవీయూ ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో 127వ సదస్సు నిర్వహింపబడింది. ఈ కార్యక్రమంలో 'ఎస్.డి.వి.అజీజ్ జీవితం సాహిత్యం' అనే అంశంపై వైవీయూ తెలుగుశాఖ పరిశోధక విద్యార్థి ఎం.పవన్ కుమార్‌రెడ్డి ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో ఎస్.డి.వి అజీజ్ 1964 ఆగస్టు 11న మోహమున్నీసా, బాబూసాహెబ్ దంపతులకు జన్మించారని, అజీజ్‌ది కళాకారుల కుటుంబ నేపథ్యం కావున తన రచనలకు చిన్నప్పుడే బీజం పడిరదన్నారు. ఆయన కర్నూలులోని కోల్సు కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారని, అక్కడ తెలుగు అధ్యాపకుడైన "ప్రసాద్ బాబు" అజీజ్ లోని రచయితను గుర్తించి ప్రోత్సహించారని, చరిత్ర విద్యార్థి కాబట్టి వెలుగులోకి రాని నిజాల్ని, పోరాటాల్ని బయటకు తేవాలన్న తపన ఉన్నట్లు అతని రచనల వల్ల తెలుస్తుందన్నారు. ఆయన 40

-3లో

గ్యారెంటీ లేని జిపియస్ మాకొద్దు

ఓపియస్ పై ఇచ్చిన హామీని నిలుపుకోవాలి:మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అధికారంలోకి వచ్చిన వారంలోనే సిపియస్ ను రద్దుచేసి,ఓపియస్ ను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాట తప్పి,ఉద్యోగ ఉపాధ్యాయులను నిలువునా మోసం చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడపలోని టి.టి.డి కళ్యాణమండపం నందు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఎస్టీయు వార్షిక కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ, ప్రతిపక్షనేతగా పాదయాత్ర సమయంలో ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు అడుగడుగునా, అధికారంలోకి వచ్చిన వారంలోనే సిపియస్ ను రద్దు చేసి,వెంటనే ఓపియస్‌ను అమలు చేస్తామని చెప్పిన మాటలు నీటిమూటల చందాన మారిపోయాయన్నారు.ముప్పై సంవత్సరాలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉండి సేవచేసిన ప్రభుత్వ ఉద్యోగులు పదవీవిరమణ తరువాత వారి జీవితాలకు భద్రత కలిగించే పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అని చెప్పి, ఇపుడు మాత్రం ఆరోజు అవగాహన లేక హామీ ఇచ్చామని చెబుతూ, మాటమార్చి ప్రత్యామ్నాయంగా తలాతోక లేని జిపియస్ ను అమలు చేస్తామని చెప్పి,కేబినెట్ లో,అసెంబ్లీలో పెట్టి ఆమోదించడం తీవ్ర అన్యాయమన్నారు.ఉద్యోగుల నోట్లో మట్టి కొట్టేలా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుపై ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదనతో రగిలి పోతున్నారన్నారు. ఎటువంటి పరిస్థితులలో జిపియస్ ను అంగీకరించేది లేదన్నారు. సిపియస్ ను రద్దు చేయడం చేతకాకపోతే సిపియస్ నే కొనసాగించాలి తప్ప మరో దానిని ఉద్యోగులపై బలవంతంగా రుద్ది,చేతులు దులిపేసుకోవాలనుకోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. పదకొండో పీఆర్సీ విషయంలో కూడా ఇదే మాదిరి కమిటీ నివేదిక బయటపెట్టకుండా, బలవంతంగా పీఆర్సీని అమలు చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదన్నారు.ఎటువంటి హామీ ఇవ్వని మనకంటే చిన్న రాష్ట్రాలైన ఛత్తీస్ గఢ్,పంజాబ్,రాజస్థాన్, జార?ండ్,సిక్కిం,హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాలు సిపియస్ ను రద్దు చేసి,ఓపియస్ ను అమలు చేస్తుంటే,మన ప్రభుత్వం మాత్రం అది సాధ్యం కాదని చెప్పడం చూస్తే, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుందన్నారు. ఇలా ప్రతి విషయంలో

-2లో

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, కడప నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవి రెడ్డిలు అన్నారు. ఆదివారం కడప నగరంలోని 4 వ డివిజన్‌లో బుడ్డాయపల్లె శ్రీ సాయి కాలేజ్ మెయిన్ రోడ్ నుండి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ చూసినా మురుగునీరు గుంతలు పడ్డ రోడ్లు కనిపిస్తున్నాయని అన్నారు. నగరంలోని ఏ డివిజన్‌కు వెళ్లిన ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి సుంకర శ్రీనివాస్, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి, యాటగిరి రాంప్రసాద్, ఆవుల వెంకటేష్, ప్రసాద్ రెడ్డి, చిన్నబాబు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అన్నమో రామచంద్రా...

రోజురోజుకు పెరుగుతున్న బియ్యం ధరలు
ఆకలి కేకలు తప్పవంటున్న పేదలు- కిలో రూ.58లు

విశాలాంధ్ర-పులివెందుల: ఈ ఏడాది బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి. ఎన్నడూ లేని విధంగా పెరిగిన ఈ ధరలు సామాన్యులు, పేదలకు పెనుభారమవుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్లో బస్తా (48 కిలోలు) రూ.2800లు పలుకుతున్నాయి ఈ లెక్కన కిలో 58 రూపాయలు చొప్పున ధర పలుకుతోంది. దీన్నిబట్టి చూస్తే కరువు కాలం నాటి అన్నమో రామచంద్రా అంటూ అలమటించాల్సి వస్తుందని పెద్దలు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవైపు విపరీతమైన వర్షాలు మరోవైపు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో వరి సాగు గణనీయంగా తగ్గింది. దీంతో మున్ముందు బియ్యం కొరత తీవ్రస్థాయిలో ఏర్పడే అవకాశం ఉన్నట్లు సామాజిక విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే ఆకాశాన్నంటిన బియ్యం ధరలు పేదలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పుడే ధరలు ఇలా భగ్గు మంటుంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే జంకు కపుడుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. బియ్యం ఎగుమతులను భారత్ నిషేధించడంతో ఆ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా పడిందని పలువురు పేర్కొంటున్నారు. దీనివల్ల బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. వివిధ కారణాలవల్ల దేశంలోనూ బియ్యం ధరలు పైకి ఎగబాగుతున్నాయి. ఫలితంగా ప్రజలపై పారం పడుతోంది. ధరలు తగ్గించాలని బియ్యం పరిశ్రమ వ్యాపార వర్గాలకు కేంద్రం ఇటీవల ఆదేశాలు ఆదేశించినట్లు సమాచారం ఈ ఏడాది వర్షాలు వరదలు రావడంతో వరి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. అలాగే అధికంగా రసాయనిక ఎరువులు వాడటం వల్ల నేల సహజ స్వభావం దెబ్బతింటోంది. దీంతో ఉత్పత్తి పడిపోయిందని రైతులు చెబుతున్నారు. అదేవిధంగా వరి పంటకు తెగుళ్లు ఎక్కువ కావడంతో అధిక దిగుబడి నుంచే రకాలను రూపొందించడం నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా ఉత్పాదకతను పెంచవచ్చనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది

గిట్టుబాటు ధర ఏదీ: అన్నదాతలు కష్టనష్టాలకు ఓర్చి వరి సాగు చేసిన గిట్టుబాటు ధర లభించలేదని సాగు రైతులు పేర్కొంటున్నారు. ఉత్పత్తి తక్కువగా ఉండటం, ఎరువులు పురుగుల మందుల ధరలు ట్రాక్టర్లు సహా పలు యంత్రాల బాడుగ పెరగడం వల్ల పెట్టుబడి ఖర్చు తడిసి మోపెడవుతోందని రైతులు తెలిపారు. అదే స్థాయిలో మద్దతు ధర లేకపోవడం సమస్యగా మారింది దీంతో కొంతమంది రైతులు వరికి బదులుగా వ్యాపార వాణిజ్య, ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో కొన్నిచోట్ల పంట విరామం ప్రకటించిన సందర్భాలు ఉన్నాయని సామాజిక విశ్లేషకులు చెబుతున్నారు. వరి సాగుకు సంబంధించి యాంత్రికరణ ప్రభుత్వ ధాన్యాన్ని కొనుగోలు చేయడం అంశాలు ఉన్నప్పటికీ సరైన గిట్టుబాటు ధర లభించనప్పుడు వ్యవసాయమంతా నిరుపయోగమయ్యే అవకాశం ఉంది.

వ్యాపారుల కిరికిరి: బియ్యం విక్రయాలలో వ్యాపారులు కిరికిరి చేస్తున్నారు. కొంతమంది వ్యాపారులు బియ్యం కొరత సృష్టించి కల్తీ బియ్యం విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరి కొంతమంది వ్యాపారులు మిల్లర్లతో కుమ్మక్కై ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నారనే విమర్శలు లేకపోలేదు.

ఇంకా మరి కొంతమంది వ్యాపా రులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధిక ధరలతో విక్రయించ దానికి బియ్యం బస్తాలను గుట్టుచప్పుడు కాకుండా రహస్య ప్రాంతాలలో నిల్వ ఉంచినట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు స్పందించి బియ్యం ధరలు సామా న్యులకు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ప్రజానీకం కోరుతోంది.

శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర - రాజంపేట: శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మి దేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పోస్టర్లను ఆదివారం రాజంపేటలో శ్రీ తిరుప్పావై భక్త సేవా సమితి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని జనవరి 7 వ తేదీన ఆదివారం తోట కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా నిర్వహిం చడం జరుగుతుందన్నారు. శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రియమైన మాసము ధనుర్మాసమని, ఈ మాసంలో స్వామివారు ఆనంద చింతుడై ఉంటాడని, శ్రీ మహావిష్ణువు ను కొలవడం ద్వారా కోరిన కోరికలు తీరుతాయని ఇతిహాసం ద్వారా తెలుస్తుందన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. కళ్యాణ మహోత్సవానికి ఉచిత పాసులకు 8897897875, 7032994384 ఫోన్ నెంబర్లను సంప్రదించా లన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీతిరుప్పావై భక్త సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రామాపురం : నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు శ్రేయోభిలాషులకు మాజీ ఎంఎల్ఏ గడికోట ద్వారకనాథ్ రెడ్డి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వల్ల జనవరి 1 వ తేదీన నూతన సంవత్సర వేడుకలకు రాయచోటి నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండలేక పోతున్నానని తెలిపారు. కొన్ని ముఖ్యమైన పనులు ఉన్న కారణంగా హైదరాబాద్ కి పోవలసి వస్తున్నది. కావున నియోజక వర్గ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు అందరూ ఈ విషయాన్ని గమనించాలి. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి ఎవరూ నా స్వగృహమునకు రావద్దు అని తెలియచేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు: ఎస్ఐ

విశాలాంధ్ర-అట్లూరు : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిభందనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని యస్.ఐ, కే సి. రాజు వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణం మధ్య నూతన సంవత్సర వేడు కలు జరుపుకోవాలని సూచించారు. ప్రత్యేకం గా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపడం చేయరాదని స్పష్టం చేశారు. అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బందికరంగా కేక్ కటింగ్ తదితర పనులు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే డ్రంకన్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేస్తామని యస్.ఐ, కెసి.రాజు వివరించారు. నూతన సంవత్సర వేడుకలు తమ కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

ప్రజలకు పంతగాని నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కొత్త సంవత్సరం ప్రారంభం సందర్భంగా రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశంపార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పంతగాని మాట్లాడుతూ చేదు జ్ఞాపకాలకు వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు. స్వార్థపూరిత వాతావరణాన్ని తొలగిద్దామని పిలుపునిచ్చారు. దుర్బలతను పారదోలి, లోపాలను సరిదిద్దుకునే శక్తిని పొందాలని ఆకాంక్షించారు. నిజాయితీ, విశ్వసనీయతలే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కు గీటురాయి అన్నారు. ప్రజల, కార్మికుల, కర్షకుల, రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నారని కొనియాడారు.

2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఆరు నూరైనా నూరు ఆరైనా 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. వేంపల్లెలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాజకీయపరంగా కాంగ్రెస్‌పార్టీకి అన్ని అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం ఖాయమైందన్నారు. ఎవరెన్ని చెప్పినా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకోవడం ఎవరితరంకాదన్నారు. ప్రస్తుతం ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారని.. తమకు కూడా పదేళ్ల అరణ్యవాసం ముగిసింద న్నారు. ఎన్నికలకు తాము కూడా అస్త్రశస్త్రాలను సిద్దంచేసుకుంటున్నా మన్నారు. గెలుపే ధ్యేయంగా తమ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తారనే నమ్మకం మాకుందన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో తమ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, భావి ప్రధాని రాహుల్‌కు ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల రాజకీయ సమాచారాన్ని వివరిం చామన్నారు. రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆరు ప్రాంతాలలో బహిరంగ సభలను నిర్వహించే విషయమై అధిష్టానికి వివరం చామన్నారు. ఈ సభలకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గేల ను కూడా ఆహ్వానించావ న్నారు. వారు కూడా తమ ఆహ్వానా నికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. ముఖ్యంగా రాహుల్ భారత్ జోడో యాత్ర, అలాగే ఏపీలో ఆరు సూత్రాల అమలు కార్యక్రమాలు తమ పార్టీకి విజయ సోపానాలన్నారు. రూ.500లకే వంటగ్యాస్ సిలెం డరు, రూ.3లక్షల వరకు వ్యవసాయ రుణ మాఫీ, ప్రతి పేద కుటుంబానికి రూ.1500లు ఆర్థిక సాయం, అలాగే ఏపీకి ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణ బాధ్యత, కడపకు ఉక్కు పరిశ్రమ, రాయల సీమ ఉత్తరాంధ్ర జిల్లా అభివృద్ధికి బుందేల్‌కండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ తదితర అంశాలు పూర్తిస్థాయిలో నెరవేరుతాయన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టో మిగతాపార్టీ మేనిఫెస్టో దిగదుడు పు అన్నారు. కావున ప్రజలు కూడా ఒక్కసారి ఆలోచించి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన కోరారు.

.. జీపీఎస్ మాకొద్దు

(మొదటి పేజీ తరువాయి) ఉద్యోగులను దగా చేయడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. బయటకు మాత్రం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెబుతూ, ఉద్యోగులను నిలువునా మోసం చేస్తున్నారన్నారు.దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు కూడా ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అని గుర్తు చేసినప్పటికీ,దానిని కూడా తుంగలో తొక్కడం దుర్మార్గమన్నారు.బలవంతంగా అమలు చేయాలనుకుంటున్న జీపీఎస్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని,బలవంతం చేస్తే మరో ఛలో విజయవాడ లాంటి ఉద్యమాలు పునరావృతమవుతాయన్నారు. పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రమాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, ఉపాధ్యాయవాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావులు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యారంగానికి గొడ్డలిపెట్టుగా మారిన జీవో నెంబరు 117ను రద్దుచేసి, పాఠశాలల విలీనప్రక్రియను ఉపసంహరించుకోకపోతే ప్రభుత్వ పాఠశాల విద్యావ్యవస్థ కనుమరుగయ్యే ప్రమాదం ఎంతోదూరంలో లేదన్నారు. ప్రభుత్వం చేపట్టే విద్యాపరమైన సంస్కరణలు విద్యను పేద, బడుగు,బలహీన, మధ్యతరగతి వర్గాల ప్రజలకు దగ్గర చేసేవిగా ఉండాలి తప్ప,దూరం చేసేవిగా ఉండడం సమాజానికి మంచిదికాదన్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం ఉద్యోగ ఉపాధ్యాయులు తమ నెలవారీ జీతాలనుండి మినహాయించుకుని, జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లాంటి ఖాతాలలో పొదుపు చేసుకుని,తీరా అవసరమై లోన్లు, తుదిచెల్లింపులకు ధరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి,సంవత్సరకాలం పాటు చెల్లించకుండా, ఆర్థిక ఇబ్బందులకు గురిచేయడం ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నామన్నారు. అదేవిధంగా పీఆర్సీ, డిఏలు, సరెండర్ లీవ్, మెడికల్ బిల్లులు, అరియర్స్ చెల్లింపులో ప్రభుత్వం చూపుతున్న ద్వంద్వవైఖరిని నిరసిస్తున్నామ న్నారు.ఏ పార్టీలైతే ఓపియస్ ను అమలు చేస్తామని చిత్తశుద్ధితో ముందుకొచ్చి, ఉపాధ్యాయ సమస్యలపై సాను కూలం గా స్పందిస్తారో వారికి మాత్రమే రాబోయే ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. త్వరలోనే ఉద్యమకార్యాచరణ చేపట్టి, సమస్యలను పరిష్కరించే వరకు పోరాడతామన్నారు. ఈ సందర్భంగా కౌన్సిల్ నందు ఓపియస్ ను తప్ప ఎటువంటి ప్రత్యామ్నాయాన్ని అంగీకరించేది లేదని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు సుబ్రమ ణ్యంరాజు, గంటా మోహన్, బాలగంగిరెడ్డి, గురుకుమార్, దాదాపీర్, పురుషోత్తం, ఇలియాస్ భాష, బాలరాజు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు జి.సూర్యుడు,చిత్తూరు జిల్లా అధ్యక్షుడు దేవరాజులరెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, పాలకొండయ్య, రవిశంకర్ రెడ్డి, చంద్రశేఖర్,శంకర్ రెడ్డి, రషీద్ ఖాన్, సంగమేశ్వరరెడ్డి, సురేష్ బాబు, నరసింహారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ రాజా కళానిలయంలో న్యూఇయర్ సంబరాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని శ్రీ రాజా కళానిలయం డాన్స్ మాస్టర్ రాజా ఆధ్వర్యంలో ఆదివారం ముందస్తు న్యూ ఇయర్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీ రాజా కళా నిలయం లో నృత్య చిన్నారుల సమక్షంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలను మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప కేక్ కట్ చేసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకులు మురళీ కృష్ణ, చెన్నయ్య, గంగా ప్రసాద్, రాజు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Notice is hereby given on behalf of my client namely komduru Subba Laksumamma w/o Subba Raju and Konduru Vasanthu kumara D/O Subba raju both of them are residents of the ykunta rachapalli village, of sibyala revenue village of rayachoty mandel Annamayya district given a notice schedule property. The Konduru Rama Raju s/o Subbaraju resident of the Y kunta Rachapalli Village of Sinbyala revenue village of Rayachoty mandel Annamayya District colluded to the following co operative authority and they are trying to grab the notice schedule property without issued a under section 104(2) (b) (ii) of AP cooperative society act 1964. My client did not take lone from the following authority and my clients did not signed on any documents in respect of the notice schedule property. My clients lands are situated within the jurisdiction of the Rayachoty Primary Agriculture credit co operative society limited Rayachoty town mandel Annamayya district But the T Sundupalli primary agricultural co operative credit society limited T Sundupalli have no right to grant a lone to the Rayachoty co operative society without amend the T Sundupalli Socity byelaws and without approved the Distrct co operative officer of kadapa District . The entire lone is proceedings and execution proceedings are void procedures and they are violated the procedural law. Now the 1) The sale officer T Sunsupalli. D C C Bank Limited Branch. T.Sundupalli mandel Annamayya District 2) The D C C Bank Limited Annamayya District Rayachoty town city mandel Annamayya District. 3) The Distract Collector Annamayya District Rayachoty town mandel , 4) The Chife Executive officer of T Sundupalli Primary Agriculture crridit co operative society limited T Sundupalli mandel Annamayya district. 5) The District co operative officer, Annamayya District, Rayachoty town city mandel, Annamayya District. 6) The supervisor T Sundupalli Mandel D C C Bank limited T Sundupalli branch. T sundupalli mandel Annamayya District. 7) The Branch manager, D C C bank limited T Sundupalli Mandel Annamayya District. The above said authority are trying to alienate the notice schedule property without right and without follow the procedural law. They are trying to alienate the notice schedule property by way of public action on 25.01.2024 at about 12.00 A M at The primary Agricultural credit co operative society limited. T Sundupalli village, post, mandel Annamayya Distrct against the procedural law. My clients are filed civil suit against the above said all the responsible person the same was pending before the Honourable principal junior civil judge Rayachoty under I A No. 684/2023 Till today. The above said Konduru ramaraju did not got the lone for develop the joint family property and also said Rama raju are the above said Number 7 are also not taken consent of the joint family members and who acquired the property be way of self though by way of sild the my first client mother gold and other ornaments and parched the property bearing the survey number. 302/1 to an extent of Ac. 1.50 cents this is not the joint family property it is my first client self acquired property. My way of this notice intimated all the general public and others not to participated in the public action without knowledge the true facts and also further requested number 1 to 7 not to conduct the public action without knowledge the true facts numbers 1 to 7 knows all the facts with mollified intention to grab the notice schedule property by way of hook or crook. If number 1 to 7 and state entire authority received all the legal notices and also they did not given a replay to my clients after receipt of the notice and now with follow the procedural all of your authority conceded public action if the sale is void all of your authorities are liable to pay the compensation the sum of 20,000,000/- to the highest bidder who succeeded in the bidding under 107 of A p co operative society act 1964. NOTICE SCHDULE PROPERTY: the notice schedule property is titivated at sybyla revenue of Rayachoty mandel Annamayya Distrct. 1) The survey number 302/1 to an extent of Ac 1.50 cents which is self acquired property of my first client. The survey number 122/2 to an extent of 0.68 cents 2) Survey number 204/1 to an extent of ac 0.12 cents. 3) Survey number 207/1 to an extent of 0.28 cents. 4 0 Survey number 2017/1 to an extent of ac 0.03 cents. 5) Survey number 230/3A to an extent of Ac 0.66 cents. 6) Survey number 262/3A to an extent of Ac 0.22 cents. 7) Survey number 263/2A to extent of 0.46 cents. 8) Survey number 279/1 to extent of Ac 1.23 cents. 9) Survey number 279/2A to an extent of Ac 0.80 cents. 10) Survey number 285/1A to an extent of Ac 0.90 cents. 11) Survey number 285/3A to an extent of 0.42 cents. 12) Survey number 279/1 to an extent of Ac 0.31 cents. 13) Survey number 302/2 to extent of Ac 1.30 cents. 14) Survey number 1946/1 to an extent Ac 0.29 cent. The above said property is situated at sibyala revenue village of Rayachity mandel Annamayya Distract. This is the joint family property of my client and above stated Konduru Rama Raju s/o Subbaraju resident of the sybyala revenue village of Rayachity mandel Annamayya District

V. CHNNA KRISHNAIAH, M.A., B.L., ADVOCATE, LAKKIREDDY PALLI

వ్యక్తిని ఢీకొన్న బొలేరో..

విశాలాంధ్ర-రాయచోటి: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని సంబేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా చిరు వ్యాపారిపై ఆదివారం బొలెరో వాహనం దూసుకెల్లడంతో ఎర్ర య్య అనే చిరు వ్యాపారికి గాయాలు కాగా లక్ష రూపా యలు విలువచేసే సామాగ్రి ధ్వంసం అయినట్టు తెలిపారు. వివరాల్లోకెళ్తే శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలానికి చెందిన ఎర్రయ్య రహదారి వ్యాపారి. బతుకుదెరువు కోసం ఆరు సంవత్స రాల క్రితం సంబేపల్లికు వచ్చినట్లు తెలిపారు. ప్రతినిత్యం జాతీయ రహదారి ప్రక్కన అద్దాలు, టోపీలు, మాస్కులు, ఒనీలు, మంకీ క్యాప్స్ పెట్టుకొని చిరు వ్యాపారం చేసుకొని భార్య పిల్లలను పోషించుకునేవారు. ఆదివారం వ్యాపారం చేసుకుంటుండగా పీలేరు వైపు నుంచి రాయచోటి వైపు వెళ్తున్న బొలెరో పికప్ చిరు వ్యాపా రిపై దూసుకెళ్లింది ఈ ఘటనలో వ్యాపారికి గాయాలు కాగా లక్ష రూపాయల వరకు సామాగ్రి దంసమైనట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు గాయపడ్డ వ్యక్తిని 108 ద్వారా రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రెండు రోజుల క్రితమే లక్ష రూపాయలు వడ్డీకి తెచ్చుకొని వ్యాపారానికి సరుకు తెచ్చుకున్నట్లు వ్యాపారి భార్య తెలిపారు.

రూ.45 లక్షలతో డ్రైనేజీ పనులు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరులో 45 లక్షల రూపాయ లతో కమలాపురం శాసనసభ్యు లు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఆదివారం భూమి పూజ చేశారు. కాంట్రాక్టర్ నీలం వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెన్నూర్ లోని లక్ష్మీ నగర్ సరస్వతి నగర్ రాజుల కాలనీ అరుంధతి నగర్ పలు కాలనీలకు డ్రైనేజీ సమస్య ఉందని చిన్నచిన్న కాలువలు ఉన్న ప్రధాన కాలువ లేనందున నీరు ఎటు వెళ్ళాక నిలబడి దుర్వాసన వస్తుందని అందుకోసం 45 లక్షల రూపాయలతో డ్రైనేజీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు త్వరగా డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జివన్ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), జయభారత్ రెడ్డి, దిలీప్ రెడ్డి, రఘురామిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, సర్పంచ్ లు సుదర్శన్ రెడ్డి, చంద్ర యాదవ్, నారాయణ రెడ్డి, కళ్యాణ్, ఎర్రసాని మోహన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, యువ కెరటం కిషోర్, పండు భాయ్, వార్డు మెంబర్ అన్నమయ్య, చంద్ర, బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల చైతన్యం కోసమే నారీ శక్తి సమ్మేళనం

విశాలాంధ్ర-గాలివీడు: సమాజంలో నేడు మహిళలు ఎదు ర్కొం టున్న సమ స్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించడానికి నారీ శక్తి సమ్మేళనాలు అని బీజేపీ మీడియా జిల్లా అధికార ప్రతినిధి యర్నాగు భాస్కర్ రెడ్డి , మండల బీజేపీ అధ్యక్షుడు గొట్లమిట్ట శ్రీనివాసులు రెడ్డి లు ,సంస్థ మహిళా ప్రతినిదులు పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి తిరుచానూరు లో జరిగిన నారీశక్తి సమ్మేళనం కు గాలి వీడు నుండి సుమారు 45 మంది మహిళలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుచానూరు లో ఆదివారం జరిగిన నారీ శక్తి సమ్మేళనం కార్యక్రమంలో గాలివీడు నుండి పాల్గొన్న మహిళలు అందరికీ ఆదర్శంగా నిలుస్తారన్నారు. వేల సంవత్సరాల నాటి నుండి భారతదేశ, భారతీయ స్త్రీ ఖ్యాతి దేదీప్యమానంగా వెలుగొందిందని. వేద, ప్రాచీన, మధ్యకాలం నుండి కూడా భారతీయ స్త్రీ అన్ని రంగాల్లో సమర్థులై, కుటుంబ, సమాజ సమాజ నిర్మాణంలో విశేష సహకారం అందించిందని మహిళా త్రిమూర్తులందరికీ మరొకసారి వందనాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మధుమతి,కవిత యాదగిరి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేవాగుణంలో దార్శనికుడు.. కే.కే. రెడ్డి

ఫౌండేషన్ ద్వారా అనేక రకాల సేవా కార్యక్రమాలు

ప్రజల హృదయాలలో శ్రీమంతుడిగా సుపరిచితుడు- విశాలాంధ్రతో ఎన్నారై కేకే రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట : ఏ దేశమేగినా.. ఎందు కాలిడినా.. పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్న ఓ కవి మాటలు అక్షర సత్యం .. పుట్టి పెరిగిన సొంతూరు నీకు చేసిందో కాదు.. సొంతూరికి నీవు ఏం చేసావో ఆలోచించు అన్న పెద్దల వాక్కును ఎంతోమంది నిజం చేసి చూపిస్తుం టారు. తాము ఎంచుకున్న మార్గంలో ఒడిదుడు కులు ఎదురైన నిరంతరం శ్రమిస్తారు. అలాంటి వారిలో ఒకరు.. ఆయనే కేకే రెడ్డి అని చెప్పడంలో సందేహం లేదు. ఉన్నతమైన కుటుంబంలో పుట్టి పెరిగిన ఆయన ఉద్యోగరీత్యా అమెరికాలో ఉన్నప్పటికీ తాను సంపాదించిన దానిలో పెద్ద కరంపల్లి ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో శ్రీపతి మున్నూరు రామలక్ష్మమ్మ మరియు మున్నూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ద్వారా తనదైన శైలిలో అనేక రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల హృదయాలలో శ్రీమంతుడిగా చెరగని ముద్ర వేసుకున్నారు. ఒకవైపు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూనే మరోవైపు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపుతున్నాడు. ఇప్పటికే తన ఫౌండేషన్ ద్వారా గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలకు ప్రతి ఏడాది సంక్రాంతికి బట్టలు పంపిణీ కార్యక్ర మానికి శ్రీకారం చుదుతున్నారు. అంతేకాకుండా ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావనను పెంపొందిం చేందుకు నూతన ఆలయాలకు శ్రీకారం చుడుతు న్నారు. ఇవే కాకుండా నిరుపేద విద్యార్థుల చదువు కోసం తనదైన శైలిలో అనేక రకాల సేవా కార్యక్రమ ాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నాడు. రానున్న రోజుల్లో కూడా పేద ప్రజల సంక్షేమం కోసం మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడమే తన ధ్యేయమన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర వ్యాపితం గా మున్సిపాలిటీ, కార్పొరేషన్ లలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లు నేలపాటి శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అను బంధం రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆదివారం రాయచోటి మున్సిపల్ కార్యాలయం నుంచి నేతాజీ సర్కిల్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించి అనంతరం కార్మికులు ఏఐటీయూసీ నాయకులు మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా మున్సిపాలిటీ కార్పొరేషన్ లలో ప్రజలు మల మూత్రాలు శుభ్రం చేస్తూ ,పట్టణాలను నగరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ ఇతర విభాగాల ఉద్యోగులు,కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని వారు ఆరోపించారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జనవరి 1న సోమ వారం నూతన సంవత్సరం సందర్భంగా... "జగనన్నకు చెబుదాం - స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి.. స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు.. జిల్లా కలెక్టరేట్ కు రావద్దని జిల్లా కలెక్టర్ గిరీష ఆ ప్రకటన లో తెలిపారు.

కనీస వేతన చట్టంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ సమీపంలో ఏఐటీయూసీ నాయకులు పి చంద్రశేఖర్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు రాణి జ్యోతి ఆధ్వర్యం లో ఆదివారం 20 రోజు నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు గుంటి వేణు గోపాల్ నిరసన కార్యక్రమానికి మద్దతు తెలియ జేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతన చట్టములతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి, అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి, 20 రోజులుగా సమ్మె అంగన్వాడీ సమ్మెను బలోపేతం గా ఉండన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం ఇస్తామన్న జగన్మోహన్ రెడ్డి మాటలు ఏమైనవని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని తక్షణమే అమలు చేయాలన్నారు. మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లు గా మార్చి, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు.

ఐసిడిఎస్ కు బడ్జెట్స్ యందు నిధులు పెంచి, ప్రీ స్కూల్ బలోపేతం చేయాలన్నారు. అర్హులైన హెల్పర్స్ కు ప్రమోషన్లు నిబంధనలను రూపొందించి, ప్రమోషన్ల వయసు 50 సంవత్సరాలు పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 2017 టీఏ,డీఏ ఇతర బకాయిల బిల్లులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు రామలక్ష్మి భవాని సులోచన యశోద రమిజా విజయలక్ష్మి ప్రభావతి మల్లీశ్వరి శుభరత్న వసంత సివమ్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలు కాదు నవమోసాలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం లో నవర త్నాలు అనే పేరుతో సంక్షే మ పథకాలు పెట్టి అవన్నీ నవమో సా లుగా చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేయడంలో దేశంలో నెంబర్‌వన్ అని టీడీపీ రాష్ట్ర మహి ళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ అన్నారు. ఆదివారం ఒంటిమిట్ట మండల ప్రజలకు 2024 నూతన సంవత్సర శు భాకాంక్షలు అలాగే టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరున నూతన సంవత్స రం శుభాకాంక్షలు తెలుపుతున్న ట్లు తెలి పారు. 2024లో టీడీపీ కుటుంబ సభ్యులం దరు సుఖసం తోషాలతో వర్ధిల్లాల ని ఆమె పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో టీడీపీ రాష్ట్రవ్యాప్తంగా ఘనవిజయం సాధిస్తుందని రాష్ట్రానికి చంద్రబాబు సీఎం అవుతారని అప్పుడే రాష్ట్రం బాగుపడుతుం దని ఆమె తెలిపారు. ఆదివారం ఓబినేని సుబ్బమ్మను అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షులు జగన్ మోహన్‌రెడ్డి కలిసి ఓబినేని సుబ్బమ్మ, ఆమె భర్త గుర య్యతో అరగంట పాటు మంతనా లు జరిపా రు. నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

సరికొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-సిద్దవటం : గడచిన సంవత్సరపు అనుభవాలు, జ్ఞాపకాలతో నూతన ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి ఆకాంక్షించారు. నూతన ఏడాదిలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు తదితర అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలు, ఆయురారో గ్యాలతో జీవించాలని, అభివృద్ధి బాటలో నడవాలని ఆయన అభిలసించారు. భగవం తుడి దయ, ప్రజల సహకారంతో రాజంపేట నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన మనసారా ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

.. ప్రతిభాశాలి 'అజీజ్'

(మొదటి పేజీ తరువాయి) దాకా కవితలు, 4 చారిత్రక నవలలు, 50 రేడియో నాటికలు, నాటకాలు, 5 స్టేజీ నాటకాలు, వందకు పైగా కథలు, 5 సాంఘిక నవలలు, 30 బాలల కథలు, 20 డిటెక్టివ్ కథలు రాశారన్నారు. రచయిత అజీజ్ తన స్పం దనను తెలుపుతూ 'తన జీవిత సాహిత్యాలపై' నెల నెలా సీమ సాహిత్యంలో చోటు కల్పించి నందుకు విశ్వవిద్యాలయ అధికారులకు, బ్రౌన్ సంచాలకులకు, సిబ్బందికి ధన్యవా దాలు తెలియజేశారు. అజీజ్ రచించిన 'టీపు సుల్తాన్' అనే పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరిం చారు. అజీజ్, పవన్‌కుమార్‌రెడ్డి లను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచా లకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి, సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి, గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక కలసి సత్కరించారు. ఈ కార్య క్రమంలో రాజారెడ్డి, ఎస్.నాగముని మధుబా బు, సాయిబాబా, కుమార్, పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

విశాలాంధ్ర – మైదుకూరు : అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె మైదుకూరులో 20,వ రోజు కబడ్డీ ఆట రూపంలో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు కబడ్డి ఆట. ఆడారు జగన్ మాస్క్ ధరించి చెల్లెమ్మలు నేను ఉన్నాను నేను విన్నాను అంటూ కూత రూపంలోవెళ్లిన జగన్మోహన్ రెడ్డి ,వేశదా రుప్పి ని అంగన్వాడీలు చుట్టుముట్టారు. అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగాప్రమోట్ చేయాలి గ్రాడ్యుటీ అమలు చేయాలి దోపిడి రాజ్యం దొంగ ప్రభుత్వం అంటు తమ డిమాండ్లను కూతురూపంలో కుస్తూ అంగన్వాడీ కార్యకర్తలు వినూత్నంగా కబడ్డీ ఆటను ఆడారు. ఈ సందర్భంగా సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి.శివకుమార్ మాట్లాడుతూ 20 రోజులుగ సమ్మె నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కనికరం లేదని అంగన్వాడీలను భయపెట్టే ప్రయత్నాలు చేస్తుందని వారు ఆరోపించారు. రాబోవు రోజుల్లో సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు అనుకూలమైన మీడియాలో అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాల్లు ధనలక్ష్మి,భారతి చెన్నమ్మ,రిజ్వానా, జి.లక్ష్మీదేవి, అనురాధ, శ్యామల, రామ తులసి, అనూష, మహే శ్వరి, సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, సిఐటియు నాయకులు జహంగీర్ భాష, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాయప్ప,వాసు, ఎద్దు రాహుల్, రాజశేఖర్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : పోరుమా మిళ్ల బంగ్ల రోడ్‌లో ఎంపీ టీసీ విశ్వనాథ రెడ్డికి భగవద్గీ త అనుబంధ గ్రంథములు ఇవ్వడం జరిగింది. త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక గిద్దలూర్ కమిటీ వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం మరియు త్రైత సిద్ధాంత సారాంశ అనుబంధ గ్రంథాలను ప్రచారం చేయడం జరిగింది. త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది. అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలో 16,17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారం అని, త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపుమాపడా నికి, ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి, సర్వ మతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవ భక్తిని పెంపొందిం చడానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- గిద్దలూరు కమిటీ అధ్యక్షులు, సభ్యులు రమేష్, శివ, సుభాషిణి, లక్ష్మీదేవి, వేకటేష్, శేకర్, పుల్లమ్మ, లీలా నారాయణ, చంద్ర శేఖర్, సుబ్బమ్మ, ఖాదర్, తదితర సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారు.

తులసిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

విశాలాంధ్ర- వేంపల్లె: పీసీసీ మీడియా చైర్మ న్ తులసిరెడ్డికి ఆదివారం ఆ పార్టీ సీనియర్ నాయకులు ముందస్తు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ మేరకు తులసిరెడ్డి స్వగృహంలో కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ కన్వీనరు నజీర్ అహ్మద్, మల్లెం విజయభాస్కర్ మరికొంత మంది నాయకులు తులసిరెడ్డి కలుసుకున్నారు, ఈ ఏడాదిలో అంతా మంచి జరగాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

సొంత నిధులతో కార్మికులకు జీతాలు చెల్లించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఏజెన్సీ నుంచి సకాలంలో జీతాలు రాక ఇబ్బంది పడుతున్నడంతో కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే తనదైన శైలిలో స్పందిం చారు. జీతాలు పెంచాలన్న తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళనలో కూర్చున్న కార్మికులకు తన సొంత నిధులతో ఆదుకునేందుకు ఎమ్మెల్యే రాచమల్లు ముందు కువచ్చారు. ఎమ్మెల్యే మాట విని తిరిగి విధుల్లోకి వచ్చిన కార్మికులకు, నష్టపోయిన నాలుగురోజుల పనిదినాల వేతనాన్ని ఎమ్మెల్యే చెల్లించేందుకు సిద్ధమయ్యారు. అలాగే ప్రభుత్వం కార్మికులకు వేతనాలు పెంచేంతవరకు ప్రతి నెల మూడు వేల రూపాయలు అదనంగా తన సొంద నిధుల నుంచి చెల్లిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రభుత్వం కార్మికులకు వేతనం పెంచేంతవరకు తన సహాయం అందిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గతంలో కూడ గోపవరం పంచాయతీ శానిటరీ వర్కర్లు, గతంలో కూడ ప్రొద్దుటూరు మున్సిపల్ కార్మికులు, జిల్లా ఆస్పత్రిలోని కార్మికులకు ఇదే తరహాలో ఆర్థిక సాయం అందించిన విశయాన్ని ఈ సంధర్భంగా పలువురు గుర్తుచేస్తున్నారు. కార్మికుల సమస్య పట్ల న్యాయమైన డిమాండ్ పట్ల తాను సానుకూలంగా ఉన్నారని, అయితే ప్రభుత్వం నిర్ణయం తీసుకొని పెంచ దానికి కొంత సమ యం పడుతుందన్నారు. అలాగే అంగన్వాడి కార్యకర్తల విశయంలో కూడ వారి డిమాండ్ల పరిష్కారం కావాలని, జీతాలు పెరిగి వారు కూడ మిగిలిన వారిలాగే ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షి స్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రొద్దుటూరు మున్సి పాల్టీలో పనిచేసే 43మంది అవుట్‌సోర్సింగ్, పబ్లిక్‌హెల్త్ వర్కర్లకు నాలుగు రోజుల దిన వేతనం మూడువేలు, అలాగే 39 మంది క్లాప్ డ్రైవర్లకు నాలు గు నెలల వేతనం, ఆందోళన కారణంగా నష్టపోయిన దిన వేతనాన్ని అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సుమారు రూ.18లక్షల నిధులను ఎమ్మెల్యే కార్మికులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, కమీషనర్ వెంకటరమణ, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, జీలాని, కమాల్, నాగరాజు, వైసిపి రాష్ట్ర నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరమా.. సకల శుభాలు కలిగించుమా...

విశాలాంధ్ర- పులివెందుల: నిము షాలు గంటలై.. గంట లు వారాలై.. వారాలు నెలలై ఇలా ఏడాది కాలం పూర్తయింది. ఏడాది పొడవునా కష్టా లు కన్నీళ్లు మిగిల్చినా వాటిని ఓ పీడకలగా భావించారు. ఎన్నడూ లేని విధంగా గత ఏడాది వ్యవసాయం రంగం కుదేలైంది. ప్రకృతి వైపరీత్యాలు, ప్రతికూల పరిస్థితులు, చీడలు తెగుళ్ల వెంటాడటంతో అన్నదాతల పరిస్థితి దయనీయమైంది. ఏడాది అతి ముఖ్యమైన ఖరీఫ్, రబీ రెండు సీజన్లు రైతులను అసంతృప్తికి, నిరుత్సాహానికి గురిచేశాయి. ఏ పంట వేసినా సకాలంలో దిగుబడి పూర్తిస్థాయిలో ఇళ్లు చేరిన దాఖలాలు కనిపించలేదు. ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితులు ఎదురవడంతో సాగు చేసిన వేరుశనగ, పత్తి పంటలు తీవ్ర నష్టాలను తెచ్చి పెట్టాయి. వేరుశనగకు వర్షాభావ పరిస్థితులు, పత్తిపం టకు వర్షాభావ పరిస్థితులకు తోడు ఎరనక్క తెగులు సోకవడంతో సాగు రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక రబీలో ప్రధాన పంటగా సాగించే పప్పుశనగ పంటకు వాతావరణం అనుకూలించలేదు. ఇదే సీజన్‌లో కంది, ధనియాల పంటలకు మబ్బుల బెడద అధికంకావడంతో దిగుబడి పూర్తిస్థాయిలో చేరే అవకా శం లేదు. ఇలా ఎన్నో విపత్కర పరిస్థితులు ఎదుర్కొం టున్న రైతులు నూతన సంవత్సరంలోకి అడుగిడు తున్నారు. ఈ ఏడాదైనా సకాలంలో వర్షాలు కురవాలని, పాడి పంటలతో పసిడి రాసులతో సుభిక్షంగా శోభాయమానంగా వర్ధిల్లాలని ఆశిద్దాం. ఆకాంక్షిద్దాం.

సీఎం జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

మండల అధ్యక్షురాలు చెరెడ్డి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి

విశాలాంధ్ర-మైలవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి తోనే రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని మండల అధ్యక్షురాలు చెరెడ్డి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి లు అన్నారు. ఆదివారం సాయంత్రం చెరెడ్డి నివాసంలో నూతన సంవత్సరవేడుకలకు వైకాపా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మండల వైకాపా నేత చెరెడ్డి చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను ఇంటింటికి పంపిణి చేస్తున్న వ్యవస్థ కేవలం మన రాష్ట్రములోనే ఉందని ఆ ఘనత సీఎం జగన్ కె చెందుతుందని తెలిపారు. నవరత్నాలు పథకం దేశానికె ఆదర్శం అని అన్ని రాష్ట్రాలు ఆంధ్ర ప్రదేశ్ లోని పథకాలను ప్రవేశ పెట్టడమే దీనికి నిదర్శ నం అని అన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి సహకా రంతో మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామని సహకరి స్తున్న ఎమ్మెల్యే, ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్య ల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎవరికైన అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకుంటేవారు మండల కేంద్రమైన మండల అధ్యక్షురాలి కార్యాలయం లో సంప్రదిం చాలని కోరారు. అర్హులైన వారందరికీ తప్పకుండ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపిపి దంపతులను మండల వైకాపా నేతలు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు. మండలం లోని ఎంపిటిసిలకు, సర్పంచ్లు, ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు చెరెడ్డి చెన్నకేశవ రెడ్డి మోరగుడి బైపాస్ రోడ్ లోని చెరెడ్డి నివాసంలో విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎంపిపి దంపతులు మండల ప్రజలకు, అధికారుల కు, వైకాపా నాయకులకు నూతన సంవత్సరములో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుడు ప్రార్థిస్తూ నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు.

గౌడ సంఘం సంక్షేమం కోసం కృషి

విశాలాంధ్ర-పులివెందుల: గౌడ సంఘం సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ సంఘం కొండయ్య కోరారు. స్థానిక మిట్టమల్లేశ్వర స్వామి కల్యాణ మండపంలో ఆదివారం గౌడసంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర కేలండరును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్థులందరికీ సంఘం అండగా ఉంటుందన్నారు. వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాల కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కొండయ్య వెల్లడించారు. గౌడ కులస్థులకు ఆరాధ్య దైవమైన రేణుక యల్లమ్మ తల్లి ఆలయానికి సంబంధించిన అన్ని విషయాలు సభ్యులతో చర్చిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ గౌరవాధ్యక్షులు వెంకట సుబ్బయ్య ,పెద్ద రమణ, చిన్న రమణ, ఆర్ మురళి కండక్టర్ మధు కళ్యాణి ఉమాదేవి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

3వ తేదీన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-లింగాల: ఈ నెల 3వ తేదీన పింఛన్లు పంపిణీ చేస్తామని ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీనా సామాజిక భద్రతా పింఛన్లతో పాటు మిగిలిన పింఛన్లను పంపిణీ చేసేవారన్నారు. అయితే పింఛన్ సొమ్ము రూ. 2750 నుంచి రూ. 3వేలకు ప్రభుత్వం పెంచిందన్నారు. దీంతో కొత్త పింఛన్లు, సాధారణ పింఛన్లు 3వ తేదీన యధా విధిగా ఇంటి వద్దకు వచ్చి అందజేస్తార న్నారు. ఈ విషయాన్ని పింఛన్ వినియోగ దారులు గమనించాల్సిందిగా కోరారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండ లంలోని, వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్య కర్తలకు, ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రుల కు, ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవ త్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ... అంద రూ సుఖ సంతోషాలతో, ఆయురా రోగ్యాల తో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండా లని శ్రీ అవధూత అబ్బిరెడ్డి రెడ్డి స్వామి, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సు లు ప్రజలపై ఉండా లని ప్రజలకు మంచి జరగాలని భగవం తుని కోరుకుంటున్నట్లు అట్లూరు మండల ఎంపి పి ఇన్చార్జిపోతిరెడ్డి రెడ్డయ్య తెలియజేశారు.

దొంగ అరెస్ట్



విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : పోరు మామిళ్ల నందు రాత్రి సమయంలో ఆపి ఉన్న లారీలు, ఇతర వాహనాల నుం డి బ్యాటరీలను దొంగ తనం చేస్తూ ఉన్న విషయంపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం అయినది. కాగా ఆదివారం ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు కడపకు చెందిన షేక్ అల్తాఫ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి ఒక లక్ష విలువ గల 15 బ్యాటరీలను స్వాధీన పరచుకుని దొంగను అరెస్టు చేసినట్లు తెలిపారు.

రక్తనిధితో బాధితులకు ప్రయోజనం

రెడ్‌క్రాస్ అధ్యక్షులు శివశంకర్‌రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రోడ్డు ప్రమాదాలు, ఇతర త్రా ఘటనల సమయంలో అత్యవసరంగా బాధితులకు రక్తాన్ని అందించేందుకు వీలుగా రక్తనిధి ఎంతో ఉపకరిస్తుందని రక్తదాన శిబిరాల నిర్వహణతో రక్తనిధికి అవసరమైన రక్తం సమకూరుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గౌతమ్ పాఠశాల ఆవరణంలో జరిగిన మానవతా స్వచ్ఛంద సంస్థ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సంస్థ కూడా రక్త నిధిని ఏర్పాటు చేయాలని సూచిం చారు. ఇందుకు రెడ్‌క్రాస్ తరపున తమవంతు సహకరిస్తానని స్పష్టం చేశారు. ఇక్కడి మానవతా సభ్యులు ప్రజా సేవకు అంకితమవు తున్న తీరును ఆయన ప్రశంసించారు. సమావేశానికి సంస్థ చైర్మన్ రఘురామిరెడ్డి అధ్యక్షత వహించగా విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, సంస్థ జిల్లా కార్యదర్శి కల్లూరు గంగాధర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు దేవానంద్‌తో పాటు స్థానిక అధ్యక్షులు జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, కత్తి ప్రతాప్‌రెడ్డి, రాచమల్లు రాజవర్ధన్‌రెడ్డి, గోపీయాదవ్, వేప రాళ్ల సాంబశివారెడ్డి, నాగమోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన నంది మండలం విజయ్ సుశీల్ ను ఆదివారం కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ ఘనంగా సన్మానించారు. గతంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సుశీల్ అనతి కాలంలోనే మంచి ప్రతిభ కనబరిచి జాతీయ రాష్ట్ర నాయకత్వం మన్ననలను పొంది రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కడప జిల్లా వాసి నియామకం కావడం శుభ పరిణామం అన్నారు. కడప జిల్లా యూత్ కాంగ్రెస్ కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని భవిష్యత్తులో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువత నిరుద్యోగ సమస్యల పట్ల కలసి కట్టుగా పోరాటాలకు శ్రీకారం చుడతామని బండి సుమంత్ కుమార్ తెలిపారు. అనంతరం సుశీల్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నన్ను నియమించిన రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి మరి ముఖ్యంగా నన్ను బలపరచిన కడప జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో కడప జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం రాష్ట్ర కమిటీ నుంచి సంపూర్ణమైన మద్దతు అందా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ అసెంబ్లీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, పులివెందుల అసెంబ్లీ అధ్యక్షుడు కొమ్మది శ్రీ సాయి, ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చక్రి, ప్రభు కుమార్, చిన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిభందనలు అతిక్రమిస్తే చర్యలు



విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిభందనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోరుమామిళ్ల యస్.ఐ, మల్లికార్జున రెడ్డి వెల్ల డించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా ప్రశాంత వాతావరణం మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపడం చేయరాదని స్పష్టం చేశారు. అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బందికరంగా కేక్ కటింగ్ తదితర పనులు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే డ్రంకన్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేస్తామని యస్.ఐ, మల్లికార్జున రెడ్డి వివరించారు. నూతన సంవత్సర వేడుకలు తమ కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

జగన్ గద్దె దిగాలి

గోడు వెల్లబోసుకున్న ప్రజలు- వైకాపా పాలనలో కష్టాలు: యువనేత 'భూపేష్' ధ్వజం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : జనం కదలాలి..సీఎం జగన్ గద్దెదిగాలని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజక వర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ముద్దనూరు మండల పరిధిలోని కెతిమ్మా పురం గ్రామంలో ఆదివారం శ్రేణులతో కలిసి భూపేష్ బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేయి చేయి కలిపి పనిచేయడం ద్వారా వైకాపాను చిత్తు చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. ఫ్యాన్‌కు ఓటేయడం ఆత్మహత్యా సదృశ్యం అవుతుందన్నారు. జగన్ పాలనకు చరమగీతం పాడి రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు అధికారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కష్టాలు వింటూ: కూలీల కష్టాలు వింటూ..వీధుల్లో నెలకొన్న సమస్యల విన్నపాలు స్వీకరిస్తూ వృద్ధులు, మహిళలను పలుకరిస్తూ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ పనితీరును ఎండ గడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ స్థానిక ప్రజలను చైతన్యవంతులు చేసే దిశగా తెదేపా ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ముందుకెళ్లారు. గత ప్రభుత్వంలోని నిత్యావసర వస్తువులు ధరలు, ప్రస్తుత ప్రభుత్వ హయాంలోని ధరలను వివరిస్తూ తెదేపా భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం సాగింది. పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యకర్తలు పసుపుజెండాలు చేతపట్టి తెదేపా అధికారంలోకి రావడం ద్వారా చేకూరు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపేలా భూపేష్ పర్యటన విజయవంతమైందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. బాణాసంచా పేలుళ్లు, డప్పువాయిద్యాలు, పూలవర్షం కురిపిస్తూ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. దుశ్శాలువలు, గజమాలలతో యువనేతను సత్కరించారు. గ్రామానికి చెందిన పలువురు తేనేటి విందు, అల్పాహారం ఏర్పాటు చేశారు. అంతకుముందు భూపేష్ గ్రామంలోని శ్రీసీతారామాలయం, దస్తగిరి స్వామి దర్గాలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ళ శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతా శివరామిరెడ్డి, వేల్పుచెర్ల బాబు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపస్ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) డైరీ, క్యాలెండర్లను ఎమ్మెల్సీ డి.సి గోవిందరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరిం చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరీ మరియు క్యాలెండర్లలో భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత భావనలు కలిగించే విధంగా ఉందని అలాగే ఉపాధ్యాయులు పిల్లలలో సృజనాత్మకత, దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. కడప జిల్లా ఆపస్ అధ్యక్షులు శెట్టెం.చెన్నయ్య మాట్లాడుతూ సి.పి.యస్ ఉద్యోగులకు పాత పెన్షన్ కొనసాగించాలని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ లను,పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న డి.ఎ, పి.ఆర్.సి ఏపీ.జి. యల్.ఐ, సంపాదిత సెలవుల బకాయిలను చెల్లించాలని మిగిలిపోయిన లాంగ్వేజ్ పండిట్లు పీ.ఈ.టి.లకు పదో న్నతులు కల్పించాలని, తదితర ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని యమ్.యల్.సి.ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి. రామకృష్ణారెడ్డి, కార్యదర్శి బాల రంగయ్య, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, గురుమూర్తి, ఆర్థిక కార్యదర్శి సత్యం, భాస్కర్ రెడ్డి, కాశినాయన మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, యమ్ రమణ,ఆర్థిక కార్యదర్శి బి.వి.రమణ, హరి,కలసపాడు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శీలారెడ్డి, సుబ్రమణ్యం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలకు అనుమతి లేదు :ఎస్ఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పాత సంవత్సరానికి వీడ్కోలు పలికేందుకు, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అనుమతి లేదని సి.ఐ.టి మధుసూదన్ రెడ్డి, ఎస్ఐ-1 హసావత్ డాక్టర్ నాయక్, ఎస్ఐ-2 అగ్నూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం ఎస్ఐ పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు, రాజంపేట డిఎస్పి వివిన్ కె చైతన్య అదేశాల మేరకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిశంబర్ 31 న ఆదివారం రాత్రి నుంచి మరుసటిరోజు తెల్లవారుజాము వరకు పలు ఆంక్షలు విధించామన్నారు. రాత్రి సమయంలో యువతీ యువకులు విద్యార్థులు రోడ్లపై విన్యాసాలు చేయడం, కేక్స్ కట్ చేయడం, బైక్ రేసింగ్ వంటివి పూర్తిగా నిషేధించామన్నారు. పోలీసు నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామన్నారు. మద్యం సేవించి రోడ్లపైన చిందులు వేస్తే లాఠీతో కోటింగ్ తప్పదని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో బాణసంచా పేల్చిడం చట్టరీత్యా నేరం అన్నారు. విద్యార్థులు, యువతి యువకులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా కుటుంబ సభ్యులు స్నేహితులతో కలసి నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. నిబందనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు, జరిమానా, జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు.ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.స్థానిక ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

ఖాళీ అధ్యాపక ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలి

డిగ్రీ కళాశాల అధ్యాపకులలో ఒక్క తెలుగు కూడా ఇవ్వరా...?

కంటి తుడుపు చర్యలు నిరుద్యోగులు సహించరు: ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంగాసురేష్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ డిగ్రీ కళాశాలల అధ్యాపక ఉద్యోగాలకు రాష్ట్రమంతా కలిపి కేవలం జూనియర్ లెక్చరర్ 47, డిగ్రీ లెక్చరర్ 240 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వటం అత్యంత దుర్మార్గమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి వి గంగా సురేష్ విమర్శించారు. ఆదివారం కడప నగరంలోని రారా గ్రంథాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిల్లలకు ఇచ్చే ఆస్తి ఏదైనా ఉంది అంటే అది కేవలం చదువు మాత్రమే అని చెబుతున్నారే కళాశాలలో అధ్యపక ఉద్యోగాలు భర్తీ చేయడంలేదన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలో ఒప్పంద అధ్యాపకులు ఉన్నప్పటికీ అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉందని ప్రతి సంవత్సరం తాత్కాలికంగా అతిథి అధ్యాపకులు(గెస్ట్ ఫ్యాకల్టీ) ని నియమించుకుంటున్నారన్నారు. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకుల కొరత తో చదువులు అరకొరగా సాగుతున్నాయని అయితే గత ఎన్నికలలో అన్ని రకాల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు జూనియర్ లెక్చరర్ ఉద్యోగాల నియామకాలు గత ఐదు సంవత్సరాలుగా చేపట్టలేదని ఈ ఐదేళ్ల కాలంలో రిటైర్డ్ అయిన వాళ్ళు అనేకమంది ఉన్నారని అవన్నీ ఖాళీలు ఏర్పడ్డాయని ఒప్పంద అధ్యాపకులు రెగ్యులర్ చేసినప్పటికీ కూడా అనేక ఖాళీలు ఉన్నాయన్నారు. అయినా ప్రభుత్వం వాటిని భర్తీ చేయకుండా జూనియర్ లెక్చరర్ లు కేవలం 47 , డిగ్రీ 240 ఉద్యోగాలకే నోటిఫి కేషన్ ఇవ్వటం అత్యంత దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో 166 డిగ్రీ కళాశాలలో ఉన్నాయని ప్రతి డిగ్రీ కళాశాలలో తెలుగు మరియు ఇంగ్లీషు సబ్జెక్టు తప్పనిసరిగా ఉంటుందని అయితే ఈ నోటిఫికేషన్ లో తెలుగు ఇంగ్లీషు లేవని తెలుగు, ఇంగ్లీష్ ఖాళీలు లేకపోవ డంఏమిటని ప్రశ్నించారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం మాతృభాషా తప్పనిసరిగా ఉండాలని ఇంజనీరింగ్ కళాశాలలో కూడా అమ్మ భాష ఉండాలని చెబుతున్నప్పటికీ జగన్ ప్రభుత్వం అసలు పెట్టిందన్నారు. ప్రభుత్వంపై నిరుద్యోగులలో ఉన్న వ్యతిరేకతను తగ్గించేందుకు కంటి తుడుపు చర్యగా అతి తక్కువ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిందని ఒక్కో జోన్ లో సబ్జెక్టుకు ఒక్క ఖాళీ కుడా లేదన్నారు. దీంతో నిరుద్యోగులలో వ్యతిరేకత మరింత తీవ్ర రూపం దాల్చిందన్నారు. తక్షణమే నోటిఫికేషన్ ను సవరించి ఎటువంటి లోపాలు లేకుండా ప్రభుత్వం గతంలో చెప్పినట్లుగా 2500 పై చిలుకు ఖాళీలు భర్తీ చేయాలన్నారు. లేకపోతే ప్రభుత్వం పతనం తప్పదు అన్నారు. ఈ సమావేశంలో ఎ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి దస్తగిరి, నగర అధ్యక్షులు సి శివ నాగేంద్ర, ఉపాధ్యక్షులు నాగార్జున, చైతన్య, సహాయ కార్యదర్శి రాజేష్ లు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

– టిడిపి సీనియర్ నాయకులు నాగూర్ వలి

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్ : మదనపల్లి నియోజకవర్గం ప్రజలకు టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మరియు టిడిపి సీనియర్ నాయకులు నాగూర్ వలి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం వారు పాత్రికే యులతో మాట్లాడుతూ 2024 నూతన సంవత్సరంలో తెలుగుదేశం - జనసేన పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రభుత్వం సుపరిపాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకొన్నారు. ఈ నూతన సంవత్సరంలో కొత్త ఆశలు,కొత్త అవకాశాలు,సరికొత్త ఆనందాలతో ప్రజలంతా సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. పాడిపంటలు సమృద్ధిగా పండి తద్వారా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.కొత్త సంవత్సరంలో ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని,గత సంవత్సర చేదు జ్ఞాపకాలు చెరిగిపోయి నూతన ఉత్సాహంతో ప్రజలంతా అభివృద్ధి పథంలో రాణిస్తు,అద్భుత ఫలితాలు సాధించాలని కోరుకుంటూ కొత్త సంవత్సరంలోకి అడుగు పెడదామన్నారు.

ఏపీ ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు రావాలి

టిడిపి ఎన్ఆర్ఐ విభాగం నాయకులు లోకేష్ కొణిదెల ఆకాంక్ష

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్ :నూతన సంవత్సరం -2024 ఏపీ ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు తీసుకు రావాలని టిడిపి ఎన్ఆర్ఐ విభాగం నాయకులు లోకేష్ కొణిదెల అకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురిసి,పంటలు సమృద్ధిగా పండి రాష్ట్రంలో సుభిక్ష పరిస్థితులు ఏర్పడాలన్నారు. అదేవిధంగా ప్రజల ఆశీస్సులు, దేవుడు దీవెనలతో టిడిపి అధికారంలోకి రావాలని,తద్వారా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర స్ఫూర్తితో నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు అనుబంధ విభాగాలకు,మిత్రులు, శ్రేయోభిలాషులకు,రాష్ట్ర ప్రజలకు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బాజాప ఉపాధ్యక్షుడు పులి నరేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం వాల్మీకిపురం లో ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నది నరేంద్ర మోడీ సర్కార్ అని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి భారతీయ జనతా పార్టీజాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని కొనియాడారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, ఆర్.బి.కె చైర్మన్ నీళ్ల భాస్కర్ , ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వానికి తమ ప్రభుత్వంముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తి సహకారంతో పనిచేస్తున్నారని తెలియపరిచారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయం గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వారన్నారు. పీలేరు నియోజకవర్గ కన్వీనర్ పుత్తూరి శ్రీకాంత్ నాయుడు భాజాపా అమలు చేస్తున్న పథకాలు పేదల దరి చేరాలని ఈ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా కో కన్వీనర్ వెంకటరమణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటాద్రి, ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్, వెలుగు ఏపిఎం నరసింహులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతృత్వంలో

జనవరి 3వ తేదీ సమ్మె జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్ : మదనపల్లి మున్సిపల్ కార్యాలయం దగ్గర నుండి సిటీఎం రోడ్డు గుండా ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో నిరసన అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏపీ మున్సిపల్ వర్కర్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వత్రి సురేష్ కుమార్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ మున్సిపల్, కార్పొరేషన్, నగర పంచాయతీలలో పనిచేస్తున్నటువంటి ఔట్ సోర్సింగ్, పర్మినెంట్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాల్లో స్కూల్ స్వీపర్ల, డ్రైవర్ల, పార్క్ వర్కర్ల, సమస్యల పరిష్కారానికై పారిశ్రామిక వివాదాలచట్టం - 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ (2) ప్రకారం సంక్రమింపబడిన హక్కు మేరకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ.ఐ.టి.యు.సి, వై.యస్.ఆర్.టి.యు.సి, టియన్.టి.యు.సి, స్వతంత్ర కార్మిక సంఘాలు కలసి మున్సిపల్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి జనవరి 3 న నుంచి సమ్మె చేపడతా ఉన్నట్టు తెలిపారు. మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్లో పనిచేయుచున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగ ఉద్యోగ, కార్మికులను, డ్రైవర్లను, పార్క్ వర్కర్లను, స్కూల్ స్వీపర్లను, పర్మినెంట్ చేయాలి. ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు ధరల అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలి. పర్మినెంట్ పారిశుద్ధ్య, మరియు ఇంజనీరింగ్ కార్మికుల జిపిఎఫ్ ఖాతాలు సాంకేతిక సమస్యలు అంటూ ప్రభుత్వం వాయిదా వేయకుండా సత్వరం తెరవాలి. పర్మినెంట్ కార్మికులకు చెందిన 2021 నుంచి పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ల ఎంకాస్మెంట్ కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి. జీవో నెంబర్ 30 సవరించి, నాటి కార్మిక శాఖ ఇచ్చిన నివేదిక ఆధారంగా స్కిల్డ్ సెమిస్కిల్డ్, హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ప్రమాదాల బారిన పడితే 10 లక్షల రూపాయలు చెల్లించాలి. టైం స్కేల్ ఉద్యోగ కార్మికులను పర్మి

నెంట్ చేయాలి. 11వ పీఆర్సీ ప్రకారం 20 వేల రూపాయలు వేతనం మరియు కరువు భత్యం ఇవ్వాలి. వాటి బకాయిలు అందించాలి.కోవిడ్ 19 విపత్తులో పారిశుద్ధ్య, పసులకు తీసుకున్నటు వంటి కార్మికులను యధావిధిగా కొనసాగించాలి. సాంఘిక భద్రత కల్పించాలి. డ్రైవర్, ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న వారికి స్కూలు స్వీపర్తలకు, హెల్త్ అలవెన్స్ ఇవ్వాలి. కరోనా విపత్తులో మరణించిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యాభై లక్షల రూపాయలు ఇవ్వాలి. ఇ.పి.ఎఫ్.ఇ.ఎస్.ఐ.లో నెలకొన్న సమస్యలను స్థానిక మున్సిపల్ కార్యాలయం నందే పరిష్కరించాలి. ఇంజనీరింగ్ విభాగంలోనూ మరియు పారిశుద్ధ్య కార్మికులకి సంక్షేమ పథకాలు (ఉదాహరణ వితంతు పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు అమ్మబడి తదితరమైనవి) తిరిగి యధాతధంగా వర్తింప చేయాలి. డివిజన్ కార్యాలయాల వద్ద కార్మికులు మస్తర్ పాయింట్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలి. పర్మినెంట్ కార్మికుల హెల్త్ కార్డులు చెల్లుబాటయ్యే లా చర్యలు తీసుకోవాలి. 62 సంవత్సరాలు నిండి రిటైర్మెంట్ అయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు గ్రాడ్యుటి చెల్లించాలి. మదనపల్లి పట్టణ ఏఐటీయూసీ కార్యదర్శి తిరుమలప్ప.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వరప్రసాద్, శ్రీనివాసులు,, మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, వాసు ,మధు, భాగ్యలక్ష్మి, నరసింహులు, మున్సిపల్ స్కూల్ స్వీపర్లు భాస్కర, మాధవి, ఖుషిద్ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లిలో జయచంద్రారెడ్డి సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-తంబళ్లపల్లె:తంబళ్లపల్లె, కురబలకోట మండలాల్లో ఆదివారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి సుడిగాలి పర్యటన చేసి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసి ప్రస్తుత రాజకీయాలపై వారి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి కోట పంచాయతీలో దశాబ్దాలుగా ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకుని రాజకీయాల్లో కాకలు తీరిన నాయకుడు మాజీ సర్పంచ్ పద్మనాభరెడ్డి ని కలుసుకొని ఆప్యాయంగా పలకరించి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకుని తమ పూర్వపు బంధుత్వాన్ని పరిచయాలను నెమరు వేసుకున్నారు. నేటి రాజకీయ పరిణామాలపై ఆయనతో చర్చించి పలు సూచనలు సలహాలు స్వీకరించారు. అదేవిధంగా పర్ల గొల్లవారి పల్లిలోని నల్లపరెడ్డి కుటుంబీకుల దేవర పెద్ద తిప్పా రెడ్డిని కలుసుకొని ఆప్యాయంగా పలకరించి రాజ కీయ సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మదనపల్లి వెళ్లి చల్లపల్లి భాస్కర్ రెడ్డి నీ కలసి రాజకీయాలపై చర్చించారు. తదుపరి కురబలకోట మండలం ముదివేడు పంచాయతీ సీనియర్ నాయకుడు భూమిరెడ్డి సురేందర్ రెడ్డి ని కలుసుకున్నారు.

వాస్తవాలకు ప్రతిరూపం విశాలాంధ్ర

క్యాలెండర్ ఆవిష్కరణలో చంద్రశేఖర్, మోహన్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-పీలేరు: విశాలాంధ్ర దినపత్రిక వాస్తవాలకు ప్రతిరూపమని పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల సమస్యలపై స్పందించడంలో విశాలాంధ్ర దిట్ట అన్నారు. ఎప్పటికప్పుడు రాజకీయ సామాజిక తాజా వార్తలు అందించడంలో విశాలాంధ్ర దినపత్రిక పేరు ప్రఖ్యాతులు సాధించిందని అన్నారు. ఎన్నో సంచనాలకు పేరుగాంచిన విశాలాంధ్ర దినపత్రిక మున్ముందు కూడా అదే ఒరవడిని సృష్టించాలని వారు ఆకాంక్షించారు. పీలేరు పట్టణంలోని విశాలాంధ్ర ప్రాంతీయ కార్యాలయంలో ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం విశాలాంధ్ర విలేఖరి జమిలా గౌస్ అధ్యక్షతనజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ మోహన్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్, నాగవేణి,వివిఎస్ఎన్ సిదార్థ విద్యా సంస్థల చేర్మెన్ మాధవి, సీనియర్ పాత్రికేయులు పఠాన్ జాకీర్,పీలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లెల జాకీర్,పాల్గొన్నారు. వారు మాట్లా డుతూ గడచిన70ఏళ్లుగా ప్రజా సమస్యలపైనఅనేక ప్రభుత్వాలతో పోరాడిన ఏకైక పత్రిక విశాలాంధ్రనని, ఎంతో మంది ప్రపంచ స్థాయి జర్నలిస్టులకు విశాలాంధ్ర పత్రిక పుట్టినిల్లని, భవి ష్యత్తులో విశాలాంధ్ర పత్రిక విజయ పరంపర కొన సాగసాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును సన్మానించిన జనసేన ఇంచార్జ్ దినేష్

కిషోర్ కుమార్ రెడ్డిను అఖండ మెజార్టీ తో గెలిపించుకుంటాం దినేష్.

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్,మహిళా నాయకులు, కార్యకర్తలు ఆయనతో కలిశారు. చంద్రబాబు మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రం ప్రత్యేక హోదా, పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు, మహిళలు ఆర్థిక ఎదుగుదల,రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, అభివృద్ధి,సంక్షేమం దృష్టిలో పెట్టుకొని జనసేన పార్టీతో పొత్తు కుదుర్చుకున్నామని,2024ఎన్నికల్లోప్రతి నియోజకవర్గ పరిధిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం జనసేనపార్టీ పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బెజవాడ దినేష్ చంద్రబాబును శాలువాలతో సత్కరించారు. దినేష్ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో అహర్నిశలు కష్టపడి టీడీపీ జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించు కొంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవి, అస్లాం, ప్రభాకర్, బాలాజీ, విజయ,గంగాధర్, హర్ష రవి,జనసేన కార్య కర్తలు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 117ను రద్దుచేయాలి

చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డిరమేష్

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు జీవో నెంబర్ 117ను రద్దు చేసి విద్యావ్యవస్థను కాపాడాలని, తెలుగుదేశంపార్టీ జాతీ య అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడుకుప్పంలో మూడురోజుల పర్యటనలో ఉండగా శుక్రవారం రాత్రి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవఅధ్యక్షులు రెడ్డి రమేష్ తమ సంఘం సభ్యులతో వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లా డుతూ రాష్ట్రంలో డిఎస్సి నిర్వహించి టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలని, అలాగే ఐదవ తరగతి వరకు మాతృ భాషను అమలుచేస్తూ,ఇంగ్లీష్ మీడియంతో పాటు సమానంగా తెలుగు భాషను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసర ముందని కోరారు. చంద్రబాబు స్పందిస్తూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి సంవత్సరం టీచర్ పోస్ట్ ల పై డిఎస్సి నిర్వహిస్తూ పోస్టులు భర్తీ చేస్తామని, అలాగే తెలుగుభాషను ప్రవేశ పెడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జీవో నెంబర్117ను రద్దు చేయాలని,పలు సమస్యలపై ఉపాధ్యాయులు ప్రభుత్వంపై వత్తిడి తీసుకోరావాలని సూచించినట్లు తెలిపారు. ఐదవతరగతి వరకు ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాలని సుప్రీం కోర్టు సూచనలు జగన్మోహన్ రెడ్డి తుంగలో తొక్కారని తెలియజేశారని అన్నారు. మాతృభాషను దూరం చేసి ఇంగ్లీష్ విద్యను ప్రవేశ పెట్టడాన్ని చూస్తుంటే మనం తెలుగు రాష్ట్రంలో ఉన్నామా లేదా విదేశాల్లో ఉన్నామా అంటూ స్పందించారన్నారు. రాబోయే భావితరాలకు పిల్లలు తెలుగు మాట్లాడడం మానేసి మాతృ భాషను మరచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నాయు డు, ప్రధాన కార్యదర్శి రామయ్య, గౌరవ అధ్యక్షులు వాసు దేవ నాయుడు, సహాయ కార్యదర్శి హరిప్రసాద్, అన్న మయ్య జిల్లా కార్యదర్శి సురేష్, భాస్కర రెడ్డి, రాజేశ్వర్, ధనుంజయ,సిపిఎస్ జిల్లా అధ్యక్షులు సుధాకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నల్లారి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పీలేరు:కలికిరి తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, అందరికి 2024నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత సంవత్సరాన్ని వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరాన్ని స్వాగతం పలకాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం 1వతేది సోమవారం టీడీపీ జాతీయనేత కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. పీలేరు నియోజకవర్గ ప్రజలకు నల్లారి అభిమానులకు టీడీపీ కుటుంబ సభ్యులకు అందరికి అందుబాటులో తమ స్వగ్రామం నగిరి పల్లిలో ఉంటున్నట్లు తెలిపారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నూతన సంవత్సరం లోకి అడుగుపెడుతున్న శుభ తరుణంలో... జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎంపీ మిధున్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, శాసనమండలి ఉపాధ్యక్షురాలు జకియా ఖానం, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికి సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలనలో అమలవుతున్న సంక్షేమాభివృద్ధి ఫలాలను పొంది ప్రతి ఒక్కరు అభివృద్ధి పథంలో పయనించాలని వారు ఆ ప్రకటనలో ఆకాంక్షించారు.

'మానవత' సేవా కార్యక్రమాలు చేయాలి

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లి మానవతా సంస్థ ద్వారా నిరుపేదల ను ఆదుకొని వారికి సహాయం చేసినప్పుడే మానవతా సంస్థ యొక్క అభివృద్ధి జరుగుతుందని సుండుపల్లి మండల చైర్మన్ మిన్నమరెడ్డి గంగిరెడ్డి పేర్కొన్నారు. నెలవారీ సమావేశంలో భాగంగా మండల కేంద్రంలోని గంగిరెడ్డి స్వగృహంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు అనంతరం సభ్యులందరూ రెండు అంశాలను తీర్మానం చేశారు చైర్మన్ గంగిరెడ్డి సహకారంతో సంక్రాంతి పండుగకు పేదలకు దుప్పట్లు పంపిణీ చేయాలని అలాగే కమిటీ హెల్త్ సభ్యులు ఫార్మసిస్ట్ శివకుమార్ సహకారంతో సుండుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం పంపిణీకి సభ్యులందరూ తీర్మానం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు చంగల్ రాయుడు సురేంద్ర రెడ్డి లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వరరావు, నరసింహులు, సురేష్ ఆచారి,రెడ్డయ్య రాజు, రెడ్డప్ప నాయుడు ఉపాధ్యాయులు హరికుమార్ ,శ్రీధర్ రెడ్డి, గణపతి నాయక్ సభ్యులు పాల్గొన్నారు.

2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొరముట్ల యూత్ సభ్యులు తొండం రాజేంద్ర, సింగమాల రాజగోపాల్, కొరముట్ల చంద్రశేఖర్, సర్పంచ్ శ్రీరాం వినోద్, ఎంపిటిసి పందేటి జనార్ధన్ రాజు, అధ్వర్యంలో ముద్రింపబడిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, జడ్పిటిసి పోలెంకోట రత్నమ్మ, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి,పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, రాఘవరాజపురం గ్రామపం చాయితీ మాజీ సర్పంచ్ మల్లు నరసింహారెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు కొరముట్ల యూత్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

ఎంజెఏస్ ఉమ్మడి కడప జిల్లా ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముస్లిం జన సైనికులు ఇప్పటివరకు పార్టీలో ఇది అంశాలలో వివిధ కార్యక్రమాల లో పాల్గొంటూ ఇదే విధంగా రానున్న రోజులలో ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థుల గెలుపుకు తమవంతుగా కృషి చేస్తామని ఉమ్మడి కడప జిల్లా ముస్లిం జనసైన్యం ప్రతినిధులు తెలిపారు. ఆదివారం కడప నగరంలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఉమ్మడి కడప జిల్లా ముస్లిం జనసైనికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసైన్యం కమలాపురం ఐటీ కో ఆర్డినేటర్ షరీఫ్ మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలోని అందరితో కలిసి ముస్లిం జన సైన్యం ఎంజెఏస్ అనే పేరుతో సంస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో తాము జనసేన పార్టీకి ఆర్థికంగా, నైతికంగా, భౌతిక మద్దతు తెలియజేస్తూ జనసేన సిద్ధాంతాలను ప్రజలకు వివరించేలా ముందుకు సాగాలని నిర్ణయించామన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ముస్లిం సామాజిక వర్గానికి తనవంతుగా అండగా నిలుస్తూ చేయూతనందించడాన్ని ఎంజెఏస్ వివరిస్తుందన్నారు. ఇటువంటి తరుణంలో తమ పార్టీ అధినేతకు మద్దతు తెలియజేయాల్సిన బాధ్యత తమందరిపై ఉందని గుర్తిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లో కూడా పర్యటించి ముస్లిం జనసైన్యం కార్యకలాపాలతో ముందుకు సాగాలని నిర్ణయించామన్నారు. మరోవైపు ముస్లింల హక్కుల సాధనకు తమ నిరంతర పోరాటాలు కొనసాగుతాయని ఆయన వివరించారు. ఈ నేపధ్యంలో ఎంజెఏస్ ప్రతినిధులు, ఆయా నియోజకవర్గాల కు చెందిన జనసేన అభిమానులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో షేక్ అలీ, గౌస్, అలీ ఖాన్, కరీముల్లా, గటే బాబ్జి, సలీం, అబ్దుల్ మాలిక్ అలాగే 10 నియోజక వర్గాల ముస్లిం జన సైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజంపేట నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట నియోజకవర్గ ప్రజలకు, రైతులకు, కరెంటు వినియోగదారు లకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎలక్ట్రికల్ స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్‌వి రమణ అన్నారు. ఆదివారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని అందరూ కుటుంబ సభ్యులతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా కరెంటును పొదుపుగా వాడాలని విద్యుత్‌ను ఆదా చేయాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు.

శ్రీ కనుమపోలేరమ్మ వారికి 41రోజుల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ పరిధిలో ఉన్న శ్రీ కనుమ పోలేరమ్మ గుడిలో ప్రతిష్ట మహోత్సవాలు జరిగి 41రోజులు కావడంతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు వేద పండితుల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు వివిధ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా పూర్వ మఠాధిపతుల కుమారులు, ఆలయ ఫిట్‌పర్సన్ ఆధ్వర్యంలో ఆలయం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ వీరనారాయణరెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొని తీంర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అమ్మవారి విగ్రహ ప్రతిష్టని గ్రామ ప్రజలతో అమ్మవారి భక్తులతో అంగరంగ వైభవంగా వేద పండితుల మధ్య ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను చేపట్టడం జరిగిందని, అందులో బాగంగానే 41వ రోజు కావడంతో ఆదివారం ఉదయం తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు వివిధ కార్యక్రమాలను వేదపండితుల మధ్య దివంగత మఠాధిపతులు కుమారులు వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య భక్తులు పాల్గొన్నారు.

బయ్యారెడ్డి మాజీ ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర- రామాపురం : మండలం, సుద్దమళ్ళ గ్రామం, బయ రెడ్డిగారి పల్లికు చెందిన గడికోట బయ్యారెడ్డి సంవత్స రికం సందర్భంగా అయన చిత్రపటం కు నివాళుల్లు అర్పి చిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ఈ కార్యక్ర మంలో..క్రిష్టారెడ్డి,మాజీ ఎంపీపీ లు గడికోట ప్రభాకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,లక్కీరెడ్డి పల్లి మార్కెట్ కమిటీ చేర్మెన్ కర్నపు విశ్వనాథ్ రెడ్డి,గంగిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ రమేష్ రెడ్డి, నాగభూశిరెడ్డి, మహేష్ రెడ్డి, యోగంజిల్ రెడ్డి, వెంకట్రామరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాగశేఖర్ రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

వివాహ రిసెప్షన్ వేడుకల్లో కాశీభట్ల మణికంఠ శర్మ

విశాలాంధ్ర - కమలాపురం : గుత్తి రెడ్డి వారి వివాహ రిసెప్షన్ కు హాజరైన టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్ శర్మ తనయుడు కాశీభట్ల మణికంఠ శర్మ. కీర్తిశేషులుగుత్తి రెడ్డి వెంకట కృష్ణారెడ్డి సావిత్రిలు వారి కుటుంబీకుల ఆహ్వానం మేరకుటిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్ శర్మ తనయుడు కాశీభట్ల మణికంఠ శర్మ. నూతన వధూవరులను ఆశీర్వదించారు. కమలాపురం నియోజక వర్గం కేంద్ర పరిధిలోని సికె దీన్నే మండలం ఉటుకురు గ్రామ కృష్ణారెడ్డి కుమారుడు చిన్నారెడ్డి ,లక్ష్మీ మాధురిలు వివాహ రిసెప్షన్ రాయచోటి రోడ్డు లో ఉన్న మాధవి కన్వెన్షన్ లో ఘనంగ జరుగుతున్న సందర్భంగా వివాహ రిసెప్షన్ కు హాజరైన కాశీభట్ల మణికంఠ శర్మ కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటా

మాజీ జడ్పీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం

విశాలాంధ్ర - సుండుపల్లి: మండలంలోని మాచిరెడ్డిగారిపల్లి గ్రామపంచాయితీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ జడ్పీ చేర్మెన్ సుగవాసి బాలసుబ్రమణ్యం పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనస్వాగతం పలికారు.తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు అనంతరం టిడిపి నాయకులతో కలిసి వాయలడ్డు బిడికిలో టిడిపి నాయకులను కలిశారు. మాచిరెడ్డిగారిపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన ఏపీని మరో బీహార్ లా మార్చేశారని తెదేపా పార్లమెంటరీ నేత, జెడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం ఆవేదన వెళ్లం చేశారు రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశారని 2019 ఎన్నికల్లో ఓడిపోయింది టిడిపి అభ్యర్థులు కాదు రాష్ట్ర ప్రజలు అని ఆయన తెలియపరిచారు. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానని బీహార్ లా ఏపీని మార్చేశారని తీవ్రంగా విమర్శించారు. ఎక్కడ చూసినా అరాచకాలు, అక్రమాలు, ప్రజలను భయభ్రాంతులను చేయడం తప్ప అభివృద్ధి కనిపించని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ఉద్యోగులు నిరుద్యోగులు, యువకులు నారా చంద్రబాబు నాయుడు పాలనను కోరుకుంటున్నారని అన్నారు. భూ హక్కు చట్టం పేరుతో రాష్ట్రంలో రైతుల కడుపు కొట్టేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఏది ఏమైనా 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమిని అఖండ మెజారిటీతో అధికారంలోకి రావడం తథ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో ఎంపీగా పోటీ చేస్తాను ఆశీర్వదించండన్నారు, గతంలో మా నాన్న సుగవాసి పాలకొండ్రాయుడును ఈ ప్రాంతం వాసులు హక్కున చేర్చుకున్నట్లు నన్ను కూడా ఆశర్వదించండి మండల ప్రజలకు అండగా ఉంటానన్నారు.వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని టిడిపి కార్యకర్తలకు సుగవాసి కుటుంబం అండగా ఉంటుందన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తన పేరును పరిశీలనలోకి తీసుకున్నారని రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.నాలుగు గ్రామ పంచాయతీల రైతులకు సాగునీటిని అందించే ప్రాజెక్టు తెగిపోయిన ఇప్పటివరకు మరమ్మత్తులు చేయకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యకర్తలందరూ ఒకటిగా ఉండి వైకాపా అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే లు తమ స్వలాభం కోసం పాకులాడుతున్నారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు రెడ్డప్ప, తెలుగు యువత అధికార ప్రతినిధి రామ్మోహన్, వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి దామోదర్ నాయుడు, బీసీ సెల్ అధికార ప్రతినిధి చిట్టెం రామచంద్ర, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఆనంద్ నాయక్, తెలిపా సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు నాయుడు, ప్రసాద్ రాజు ఎల్.వి రమణ, చంద్రమౌళి, రెడ్డి నాయక్, మేకల మహబూబ్ బాషా, అమర్నాథ్ రెడ్డి, ఎర్రం రెడ్డి, ఉప సర్పంచ్ ఆకుల శివకుమార్ పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టిడిపి అధికారంలోకి రావాలని తిరుమలకు పాదయాత్ర

విశాలాంధ్ర-వేంపల్లె: రాబోవు కాలంలో టిడిపి అధికారం లోకి రావాలని కోరుకుంటూ టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి తిరుమలకు పాద యాత్ర చేపట్టారు. సుమారు 50 మంది బృందంతో కలిసి ఆమె ఆదివారం పులివెందుల శ్రీవారి ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వేంపల్లెకు చేరిన భూమిరెడ్డి ఉమాదేవి బృందానికి వేంపల్లె టిడిపి శ్రేణులు సంఘీభావం తెలిపారు. వేంపల్లెకు చేరుకున్న ఎమ్మెల్సీ సతిమణి ఉమాదేవి, కుమారుడు మణికంఠరెడ్డిలను టిడిపి యువనేతలు పోతిరెడ్డి శివ, మహమ్మద్, వేమా కుమార్, చెంద్రాయుడు, భానుకిరణ్, రెడ్డెయ్యలు కలిసి సంఘీభావం ప్రకటించారు. రాజీవ్ నగర్ నుంచి కుమ్మరాంపల్లి గ్రామం వరకు వారివెంట నడిచారు. టిడిపి యువనేతలు మాట్లాడుతూ ఎమ్మెల్సీగా గెలుపొందిన రామ గోపాల్ రెడ్డి, అలాగే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించి, అధికారంలోకి రావాలంటూ.. పులివెం దుల-తిరుమలకు పాదయాత్ర చేపట్టడం అభినందనీయ మన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలండర్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పిస్తామని యువతను నమ్మించి మోసం చేసిన వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు నిరుద్యోగ యువత సిద్ధంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర ప్రగతి, అభ్యున్నతి సాధ్యమని అభిప్రాయపడ్డారు.

3న మున్సిపల్ కార్మికుల సమ్మె జయప్రదం చేయండి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-బద్వేల్ : కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపుమేరకు పిలుపు లో భాగంగా బద్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మోకాళ్ళ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా, నిరంకుశంగా వ్యవహరించకుండా కార్మిక సంఘాలతో చర్చలు జరపాలన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీసవేత నం రూ. 26వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. పట్టణాల విస్తరణతో కార్మికుల సంఖ్యను పెంచడంతో పాటు ఆప్కాస్ ద్వారా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజ నాలు కల్పించడంతో పాటు వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, గ్రాట్యూటీ, పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు నైపుణ్యాన్ని బట్టి వేతనాలు చెల్లించాలని శాశ్వత ఉద్యోగులకు ఆర్జిత సెలవులు, జీపీఎఫ్ ఖాతాలు, హెల్త్ కార్డుల్ని జారీ చేయాలని డిమాండ్ చేశారు.నాన్ మస్టర్ రోల్ ఉద్యోగులకు కనీస టైమ్ స్కేల్ అమలు చేసి, కరవు భత్యం చెల్లింపు, పాతశాలల్లో ఆయాలకు కనీస వేతన చెల్లింపు డిమాండ్లతో సమ్మెకు సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య సీనియర్ నాయకులు జెవి రమణారావు దేవా శ్రీనివాసరాజు శీను నరసింహులు గోపి తదితరులు పాల్గొన్నారు.

మూడవ తేదీ పింఛన్లు పంపిణీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పురపాలిక పరిధిలోని అందరికీ ముందుగా 2024వ సంవత్సరపు నూతన సంవత్సరం శుభాకాంక్షలు. మైదుకూరు పురపాలిక పరిధిలో క్రొత్తగా మంజూరైనా పింఛనులు మరియూ అన్ని పింఛనులు రూ/-2750/- నుండి రూ.3000/-కు పెంచిన సందర్భముగా శాసనసభ్యులు చేతులమీదుగా 03.01. 2023 వ తేదీ బుధవారం నాడు మైదుకూరు జడ్పీ హైస్కూల్, నందు పంపిణీ చేయడం జరుగుతుంది. పెన్షనర్లు ఎటువంటి ఆందోళన చెందకుండా 3వ తేదీనుం డి పింఛనులు తీసుకోవలసినదిగా కమీషనర్, రంగస్వామి తెలిపారు.

ఈ ఏడాదైనా చికుబుకు రైలు కరుణించేనా..

రాయితీ టికెట్ల కోసం సీనియర్ సిటిజెన్ల నిరీక్షణ

విశాలాంధ్ర-పులివెందుల: ఈ ఏడాదైనా చికుబుకు రైలు కరుణించేనా అంటూ సీనియర్ సిటిజెన్లు రాయితీ టిక్కెట్ల కోసం నిరీక్షిస్తున్నారు. 2019 కి ముందు రైలు ప్రయాణంలో సీనియర్ సిటిజెన్లకు రాయితీ లభించేది. 60 ఏళ్లు పైబడిన మగవారికి 45 శాతం, అలాగే 58 సంవత్సరాలు పైబడిన మహిళలకు 50 శాతం చొప్పున రైలు చార్జీలలో రాయితీ లభించేది. ఈ లెక్కన రాయితీపై దేశంలో ఎక్కడి నుంచైనా ప్రయాణించే సౌలభ్యం కేంద్రం కల్పించింది. దీంతో అర్హత కలిగిన వారందరూ రైలు రాయితీపై పుణ్యక్షేత్రాలకు వెళ్లేవారు. ఇదంతా కోవిడ్ రాక ముందు సీనియర్ సిటిజన్లకు సౌలభ్యం ఉండేది. దురదృష్ట వశాత్తు కరోనా సమయంలో ఈ రాయితీ ప్రభుత్వం నిలిపివేసింది, కోవిడ్ సంక్షోభాన్ని అధిగమించడానికి దేశం విజయవంతంగా ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రభుత్వం ఈ ప్రయోజనకరమైన మినహాయింపు పును పునరుద్ధరించలేదు. కోవి డ్ అనంతరం మునుపటి పరిస్థితులు నెలకొన్నా రాయితీ మాత్రం కేంద్రం ససేమిరా అం ది. పైగా గత ఏడాది పార్లమెంటు సమావేశాల్లో రైల్వేలో నష్టాలు వస్తున్న నేపథ్యంలో సీనియర్ సిటిజెన్ల రాయితీలను పునరుద్ధరించలేమంటూ ఆ శాఖ మంత్రి తేల్చి చెప్పారు. దీంతో అప్పటినుంచి ఇప్పటివరకు సీనియర్ సిటిజెన్లు రాయితీ సౌకర్యం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇది ఇలా ఉండగా ప్రస్తుతము రాబోవు కాలంలో బడ్జెట్లో రైలు టికెట్లపై 50 శాతం తగ్గింపు కోసం వాదన జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ సానుకూల స్పందనను సీనియర్ సిటిజెన్లు ఆశిస్తున్నారు. వచ్చే ఏడాది బడ్జెట్ ప్రకటన తర్వాత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రైలు చార్జీలపై ప్రభుత్వం మళ్లీ రాయితీ పునరుద్ధరించవచ్చని సీనియర్ సిటిజెన్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విధివశాత్తు దివ్యాంగులైన వారికి రానున్న రోజుల్లో ప్రత్యేక సదుపాయాల కల్పనకు తాను కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. 64వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్నిపురస్కరించుకొని తన కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, ఊతకర్రలు, ట్రై సైకిళ్ళు, ఎలక్ట్రికల్ బైకులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. సమాజంలో ని ప్రతి ఒక్కరు దివ్యాంగుల పట్ల ప్రేమ, స్నేహ పూర్వకంగా వ్యవహరించడం ద్వారా వారిలో మనోధైర్యాన్ని నింపాలని ఆయన సూచిం చారు. కాగా తమ ఇబ్బం దులను గుర్తిం చిన ఎమ్మెల్యే సహకరించడం పట్ల దివ్యాంగులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎస్.పుల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్యానారాయణరెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గోపవరం గ్రామ పంచాయ తీలోని అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. గోపవరం గ్రామ పంచాయతీలో సిమెంట్ రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల గోపవరం గ్రామ పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కోసం రూ.20లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు, కాలువల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దేవిప్రసాద్ రెడ్డి, సర్పంచ్ మోషె, కొండయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ ఓబయ్య యాదవ్, శివారెడ్డి, ఆదినారాయణరెడ్డి, శౌరి సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

20వ రోజు ఆట పాటలతో అంగన్వాడీ వర్కర్లు నిరసన

విశాలాంధ్ర-సుండుపల్లె : అంగన్వాడీలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో భాగంగా ఆదివారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా కన్వీనర్ నాగేశ్వరి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు విశ్వనాథ నాయక్ ల ఆధ్వర్యంలో ఆట పాటలతో నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు సుండుపల్లె మండల కేంద్రంలోని దీక్ష శిబిరం వద్ద తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ ఆటపాటలతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ గత 20 రోజులుగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు రోడ్లపైకి వచ్చి శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ఈ ప్రభుత్వంలో చలనం లేదన్నారు.అంగన్వాడీలు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతేగాక న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఒకవైపు అంగన్వాడి వర్కర్లు సమ్మె చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అలా చేయకుండా గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ద్వారా దౌర్జన్యంగా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి చిన్నపిల్లల వస్తువులతో ఆటలాడుకోవడం అంగన్వాడి వర్కర్లను అవమానపరచడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడి వర్కర్లు కోరుతున్న న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించకపోతే సమ్మెను ఆపే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు రజిని, రామతులసమ్మ, విజయ, సంధ్య,రేణుక, అనురాధ, రమణకుమారి, తులసి,విజయ కుమారి, స్వర్ణకుమారి, పద్మావతమ్మ తదితర అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆక్సిజన్ సిలిండర్ అందజేసిన సుబ్బరాయుడు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం సాయి నాధపురం గ్రామం లో ఉన్నటు వంటి సిగమాల శివ నాగు అనే వ్యక్తికి ఆరోగ్యరీత్యా బాగాలేని విషయం భారతీయ జనతా పార్టీ మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ సుబ్బరాయుడు దృష్టికి తీసుకురావడం తో అతనికి ఆక్సిజన్ సిలిండర్ అవసరమని కోరడంతో వెంటనే స్పందించి అతనికి ఆక్సిజన్ సిలిండర్ వితరణ చేశారు.

సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-రామాపురం : గడచిన సంవత్సరపు అనుభవాలు, జ్ఞాపకాలతో నూతన ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. నూతన ఏడాదిలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు తదితర అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని, అభివృద్ధి బాటలో నడవాలని ఆయన అభిలషించారు. భగవంతుడి దయ, ప్రజల సహకారంతో రాయచోటి నియోజక వర్గంతో పాటు నూతన జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన మనసారా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు ఆర్ రమేష్ కుమార్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

2024కు ముస్తాబైనా చర్చిలు, ఆలయాలు

విశాలాంధ్ర -మైలవరం : నూతన సంవత్సరసందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోని చర్చిలు మరియు పలు ఆలయాలు విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. చర్చిలలో ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఆలయాలలో నూతన సంవత్సరము సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం ఏర్పాట్లు చేశారు.నూతన సంవత్సరములో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మండలములోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాజీ జడ్పీటీసీ అల్లె చిన్న చెన్నారెడ్డి, వద్దిరాల స్వతంత్ర ఎంపిటిసి శారద, దొడియం మల్లెల రవీంద్ర రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, వద్దిరాల సూర్యాపేద్దిరాజు, రమణ రావు, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి, చిన్నకొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, గొల్లపల్లి హుస్సేన్ రెడ్డి ప్రజలకు నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు.